# సమ్మోహనం పద్య వైభవం!



అనంతరం చంద్ర కన్నెగంటి, కదీర్‌బాబు మంచి కథలను జనరంజకంగా వినిపించారు. సామాజిక స్పృహతో నిండిన ఈ కథలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. సద్గుణవంతుడు, ప్రతిభావంతుడు సమాజంలో ఎలా అణచివేతకు గురవుతున్నాడో వివరించే కథలు చెబుతూనే మధ్య మధ్యలో అలనాటి మన గాయకులు, నటులు, సాహిత్యం, సంగీతం లాంటి పలు విషయాలపై ప్రసంగించారు. వీరి కథలలో భాషా సౌందర్యం, గ్రామీణ వాతావరణం, విద్యార్థుల మధ్య ఉండే ఈర్ష్యా స్పర్థలు ప్రస్ఫుటమయ్యాయి.

హైదరాబాద్ నుంచి వచ్చిన 'సమైక్య భారతి సత్యనారాయణ' ఆంధ్ర దేశంలో తాము నిర్వహిస్తున్న సంగీత, సాహిత్య, నాటక కార్యక్రమాల గురించి వివరించారు.

ప్రసాద్ తోటకూర పరిచయ వాక్యాలతో ప్రారంభమైన ఈ సభ అక్కిరాజు సుందర రామకృష్ణకు పుష్పగుచ్ఛాన్ని శ్యామల అందించడంతో ముగిసింది. ఆ వెంటనే ప్రముఖ గాయకుడు కారుణ్య ప్రసంగం చక్కని రాగమాలిక గీతాలాపన సభకు నూతనోత్సాహాన్ని ఇచ్చింది. డల్లాస్‌లోని ఆంధ్రులకు ఈ సాహితీ కార్యక్రమం ఒక మరపురాని అనుభూతిగా నిలిచింది.